క్యాన్సర్‌పై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

ఆరోగ్యంపై అవగాహనతో వ్యాధులు దూరం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 17 : జీవన విధానంలో మనిషి తన ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు అన్నారు. భువనగిరి కోర్టులో శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బీబీనగర్ ఎయిమ్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో క్యాన్సర్ గుర్తింపు-నివారణ-చికిత్సపై అవగాహన సదస్సు, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యంతోపాటు ఆహార శుద్ధి లేకపోవటంతో క్యాన్సర్, ఇతర వ్యాధులు సోకుతున్నట్లు పేర్కొన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మారుతిదేవి మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే దాని నుంచి బయటపడవచ్చన్నారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య మాట్లాడుతూ.. న్యాయ సేవా సంస్థ ద్వారా జిల్లాలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యురాలు వాహిని, జిల్లా వైద్యుడు అనిల్, వైద్య బృందం క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

మోటకొండూర్ మండలంలోని చాడలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మోటకొండూర్ మండలాభివృద్ధికి కృషి చేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మోటకొండూర్, ఫిబ్రవరి 17 : మోటకొండూర్ మండలాభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని, మండల కేంద్రంలో పక్కా భవనాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అంతకు ముందు ప్రభుత్వ విప్‌ను సన్మానించారు. అలాగే మండలంలోని చాడ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి, వైద్యులు విజయ్, మోజెస్ పాల్గొన్నారు.


బీబీనగర్ : పూజల్లో పాల్గొన్న ఆలయ చైర్మన్ పద్మావతి, భక్తులు

వెంకిర్యాలలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

బీబీనగర్, ఫిబ్రవరి 17 : మండలంలోని వెంకిర్యాల లక్ష్మీనారాయణ స్వామి ఆలయ రాజగోపురం, విమానగోపురం, ధ్వజస్తంభం, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను త్రిదండి రామానుజజీయర్ స్వామి శాసనములతో, మంగళగిరి యాదగిరి స్వామి, వెంకట రమణాచార్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు ఆలయ చెర్మన్ రాచమల్ల పద్మావతీశ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు స్వామివారి ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా శనివారం జలాధివాసం, మూలమంత్ర హోమం, సుదర్శన యాగం, పంచాంగ, ధ్యానాది వాసం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, దేవాదాయ శాఖ అధికారి నరేందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్తలు సోము రమేశ్, డబ్బీకార్ రాజేశ్వర్, పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భద్రావతి భావనారుషి కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో భద్రావతి-భావనారుషి కల్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సుప్రభాతం, మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, శతఘటాభిషేకం, అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం మహిళలు శతఘాటాభిషేకం బిందెలతో స్వామి వారికి అభిషేకం చేశారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో యజ్ఞం, రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామావళి జరిపించారు.

కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజారమేశ్, ధర్మకర్తలు యాదగిరి, బాలరత్నం, రమేశ్, కృష్ణ, యాదగిరి, సిద్ధిరాములు, యాదగిరి, బాల నర్సింహ, భార్గవి, రాజ్యలక్ష్మి, వరమ్మ, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్ నీటితో ముత్తిరెడ్డిగూడెం చెరువును నింపాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 17 : బస్వాపురం ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేసి ముత్తిరెడ్డిగూడెం చెరువును నింపి రైతాంగానికి సాగునీరు అందించి ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో సమస్యలను అధ్యయనం చేసి మాట్లాడారు. బోరు బావులపై ఆధారపడి సుమారు 800 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా వర్షాభావంతో బోరు బావులు వట్టిపోతున్నందున పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కొండ అశోక్, కార్యదర్శి కూకుట్ల కృష్ణ పాల్గొన్నారు.

రాయగిరిలో సైకో వీరంగం

- ముగ్గురు మహిళలపై కర్రతో దాడి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 17 : పట్టణ పరిధిలోని రాయగిరిలో శనివారం సైకో వీరంగం సృష్టించాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భీమనమైన లక్ష్మమ్మ, కొత్త రమణమ్మ, మల్లెబోయిన పద్మ ఇంటి ఆవరణలో మాట్లాడుకుంటున్నారు. ఈక్రమంలో గుర్తు తెలియని వ్యక్తి వారి వద్దకు వచ్చి కర్రతో దాడి చేశాడు. దాంతో లక్ష్మమ్మ తలకు తీవ్రగాయాలు కాగా.. పద్మ, రమణమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మహిళలపై దాడికి పాల్పడ్డ గుర్తు తెలియని వ్యక్తి(సైకో)ని స్థానికులు పోలీసులకు అప్పగించారు.

భువనగిరి అర్బన్ : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి


ఆలేరు : కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

ఆలేరు రూరల్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం

బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచారు. పలు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పలు చోట్ల అన్నదానాలు చేశారు. భువనగిరి పట్టణంలోని రైతుబజార్ సమీపంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరులోని డబుల్ బెడ్రూం కాలనీలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, మండల, గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : కేసీఆర్ జన్మదినం సందర్భంగా తుల్జాభవానీ ఆలయంలో పూజలు చేయించిన భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌గౌడ్

రాజాపేట : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం) : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లి : కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి

వలిగొండ : కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు


చౌటుప్పల్ : ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అడ్డగూడూరు : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు : బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్

రామన్నపేట : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోటకొండూరు : మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్‌ను కట్ చేస్తున్న ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి కలెక్టరేట్ : కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

బీబీనగర్ : పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట : స్వామివారి వైకుంఠ ద్వారం వద్ద కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య, జడ్పీటీసీ అనూరాధ

జాబ్‌కార్డు ఉన్నవారంతా ఉపాధి హామీ పనికి వెళ్లాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఆత్మకూరు(ఎం) కప్రాయపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 17 : జాబ్‌కార్డు ఉన్న వారంతా ప్రతి రోజూ ఉపాధి హామీ పనికి తప్పనిసరిగా వెళ్లాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. శనివారం మండలంలోని కప్రాయపల్లిలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో కూలీలకు వంద రోజుల పని కల్పించాలన్నారు. అలాగే గ్రామంలో వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని, గ్రామ నర్సరీలో అన్ని రకాల మొక్కలు పెంచాలని పంచాయతీ కార్యదర్శి మహేశ్‌కు సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ నర్మద ఉన్నారు.

భువనగిరి అర్బన్ : ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట, ఫిబ్రవరి 17 : మండలంలోని నెమిలె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని దేదీప్య పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ప్రతిబ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్లు రంగారావు, శేషగిరిరావు, రూప, శంకర్, జ్యోతి పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాపేట : ఉపాధ్యాయులతో విద్యార్థులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగెడపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతు శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు భార్గవి, ఎల్ఎన్ రావు, శ్రీరాములు, సత్తయ్య, వెంకన్న, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, ఫిబ్రవరి 17 : చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఈ వినీల్‌కుమార్, సతీశ్‌గౌడ్, నర్సింహగౌడ్, స్వామి, యాదయ్య, రాజశేఖర్‌రెడ్డి, లింగస్వామి గౌడ్, కిరణ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి17 : మండలంలో విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. శనివారం అఖిరెడ్డిగూడెం గ్రామంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకు రూ.7,32,200 విలువైన కంప్యూటర్ ల్యాబ్ ఫర్నిచర్‌ను దివిస్ పరిశ్రమ యాజమాన్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంజయ్య, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

అడ్డగూడూరు, ఫిబ్రవరి 17 : మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సభ్యురాలు చుక్క యాకమ్మ 4 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మృతురాలి భర్త పాపయ్యకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, నాయకులు ఓర్సు పురుషోత్తం, మందుల కిరణ్, రాములు, సోమన్న, అంజయ్య, పాపయ్య, నరేందర్ పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వీవర్స్ సర్వీస్ సెంటర్ ఏడీ పుగ్‌లెంతి

వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకోవాలి

- వీవర్స్ సర్వీస్ సెంటర్ ఏడీ పుగ్‌లెంతి

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 17 : చేనేత కార్మికులు చేతి వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకోవాలని వీవర్స్ సర్వీస్ సెంటర్ ఏడీ పుగ్‌లెంతి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని శ్రీ రంజన్ సిల్క్ ఇండస్ట్రీస్‌లో ప్రధానమంత్రి సమర్థ పథకంలో భాగంగా చేనేత కార్మికులకు రంగుల అద్దకంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచి మేరకు నూతన డిజైన్లతో వస్త్రాలను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ సూపరింటెండెంట్ పవన్ కుమార్, శ్రీరంజన్ సిల్క్ ఇండస్ట్రీస్ అధినేత ఎన్నం శివకుమార్, శిక్షకుడు భోగ బాలయ్య పాల్గొన్నారు.

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరిస్తున్న టై అండ్ డై అసోసియేషన్ ప్రతినిధులు

పోచంపల్లికి టూరిజం బస్సులు నడుపాలి

- ఎమ్మెల్యే కుంభంకు టైఅండ్‌డై అసోసియేషన్ వినతి

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 17 : పర్యాటక ప్రాంతంభూదాన్‌పోచంపల్లికి టూరిజం బస్సులు నడుపాలని టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు.

కార్యక్రమంలో టై అండ్ డై గౌరవ అధ్యక్షుడు కర్నాటి బాలరాజు, ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికాల రామనరసింహ, సహాయ కార్యదర్శులు గంజి బాలరాజు, వనం దశరథ, ప్రతినిధులు పాల్గొన్నారు.